చివరి ఆకు కొనేవరకు ప్రభుత్వ అండ

అమరావతి, మే 24 (తెలుగుప్రభ): పొగాకు రైతులు పండించిన బ్లాక్ బర్లీని చివరి ఆకు కొనే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. బ్లాక్ బర్లీ పొగాకు రైతులు, బయ్యర్లుగా ఉన్న కంపెనీ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం మార్టూరు మండలం పర్చూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. సుదీర్ఘ చర్చ అనంతరం బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి ప్రకటించారు. బ్లాక్ బర్లీ పొగాకును రెండు గ్రేడ్లతో కొనుగోలు చేస్తామని మంత్రి తెలిపారు. కామన్ వెరైటీ క్వింటా ధర రూ.12 వేలకు, లో గ్రేడ్ రకాన్ని రూ.6,000ల లతో కొనుగోలు చేయాలని ధరలను నిర్ణయించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలలో హెచ్చు, తగ్గులు ఉన్నప్పటికీ నిర్ణయించిన ధరను అమలు చేయాలని కంపెనీలకు సూచించారు. పొగాకు కొనుగోలులో ప్రాసెసింగ్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. అవసరమైతే మార్క్ ఫెడ్ ద్వారా బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు ప్రారంభిస్తామని ప్రకటించారు. చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వాని దేనన్నారు. ఇందుకోసమే ఆరు సబ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కంపెనీలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. కంపెనీల వద్ద సిబ్బంది లేకపోతే ప్రభుత్వ సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. వేర్ హౌసింగ్ గోడౌన్లను వినియోగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

కంపెనీలు కథలు చెప్పడం మానాలి

సంక్షోభం నుంచి రైతులను బయటకు తెచ్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి అచ్చంనాయుడు చెప్పారు. కంపెనీలు కథలు చెప్పడం మాని రైతులకు మేలు చేసే ఉద్దేశంతో స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. కంపెనీలు స్పందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారనే విషయాలను గుర్తించాలన్నారు. బయ్యర్లుగా ఉన్న కంపెనీలు ఫోన్ చేసినా స్పందించడం లేదని, ఇలా వ్యవహరిస్తే ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. సాధారణంగా 25 మిలియన్ కిలోల పొగాకు సాగు చేయాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 75 మిలియన్ కిలోల పొగాకు సాగు చేపట్టినట్లు తెలిపారు. ఇదే క్రమంలో అంతర్జాతీయ మార్కెట్లో కొంత డిమాండ్ తగ్గడమే సంక్షోభానికి కారణమని వివరించారు. మిర్చి, కొబ్బరి, బ్లాక్ బర్లీ, మామిడి పంటలు సంక్షోభంలోకి కూరుకుపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంక్షోభంలో ఉన్న రైతులకు ధైర్యం కల్పించాలి, వారి కోసం కంపెనీలు బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. రైతు పక్షపాత ప్రభుత్వంగా రైతుల వెంట నిలిచిందన్నారు. ఆత్మహత్యల మాట ఈ ప్రభుత్వంలో వినపడరాదన్నారు. ధరల స్థిరీకరణ నిధికి రూ.130కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇటీవల సంక్షోభంలోకి వెళ్లిన టమోటా రైతులను ఆ నిధి నుంచి ఆదుకున్నామన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను బయ్యర్లు ఆదివారం నుంచే కొనుగోళ్లు ప్రారంభించాలని సూచించారు. ఇలాంటి పరిస్థితి రానున్న రోజుల్లో కనిపించరాదని, ప్రత్యామ్నాయ పంటల వైపునకు వెళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతుల్లో చైతన్యం తేవాలని ఆదేశించారు.

ఆత్మహత్య అనే మాటే వినపడొద్దు

సంక్షోభం వంటి ఇబ్బందులు వచ్చినప్పుడే రైతులను ఆదుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కంపెనీల ప్రోత్సాహంతోనే బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేశారని, చివరి ఆకు వరకు కొనేలా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. ఆత్మహత్యలు అనే మాట వినపడరాదు, అలాంటి ఆలోచన రైతుల్లోకి రాకూడదన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలిచిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నేపథ్యంలో కంపెనీలు ముందుకు రావాలి కోరారు. సమస్యల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తించాలన్నారు. వచ్చే ఏడాది పొగాకు పంట సాగు తగ్గించేలా అధికారులు ప్రణాళికలు పొందించుకోవాలన్నారు. రైతుల బాగుంటేనే, కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరూ ఇలా ఒకరికొకరు సంయమనంతో ముందుకు సాగాలన్నారు. ప్రాసెసింగ్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, మంత్రి ప్రకటించడంతో ఐటిసి 10 మిలియన్ కు మించి కొనుగోలు చేయాలని, జిపిఐ కంపెనీ 20 మిలియన్లకు పైగా కొనుగోలు చేయాలన్నారు. అలాగే మిగిలిన కంపెనీలు లక్షాలకు మించి పొగాకు కొనుగోలు చేపట్టాలన్నారు. బయ్యర్లు ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, ఈడీ విశ్వసే, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ సురేశ్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేశ్ బాబు, మార్క్‌ఫెడ్ అధికారి కరుణ, ఉద్యాన శాఖ ఏడీ జెన్నమ్మ, 20 కంపెనీల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రమను ప్రభుత్వం గుర్తించింది

సంక్షోభంలో ఉన్న రైతులను ప్రభుత్వం కాపాడుతుందని, ఆఖరి కిలో సైతం పొగాకు కంపెనీలు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బీ. రాజశేఖర్ హామీ ఇచ్చారు. రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేపిస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చిందన్నారు. రైతుల శ్రమను ప్రభుత్వం గుర్తించిందన్నారు. మంచి ధరలతో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. పొగాకు రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ జే. వెంకట మురళి తెలిపారు. మంత్రి ప్రకటించిన ధరలతో కంపెనీలు ముందుకు వచ్చి పొగాకు పంటను కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియ, ధరల అమలుపై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. ప్రభుత్వం కేటాయించిన మేరకు కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయా లేదా నిరంతరం పరిశీలిస్తామన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు గ్రేడ్లతోనే పొగాకు కొనుగోలు జరగాలన్నారు. పర్యవేక్షణ సెల్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం చేపట్టే విధి విధానాలను ఆయన వివరించారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా కంపెనీలు ముందుకు రావాలని ఆయన కోరారు. బ్లాక్ బర్లీ పొగాకు సాగుతో తీవ్రంగా నష్టపోయామని, కనీస మద్దతు ధర అమలు చేయాలని ఇంకొల్లు దుద్దుకూరు రైతులు హరిబాబు, వాసు బాబు, కె వెంకట సుబ్బారావు, సూది సుబ్బారావు, మహిళా రైతు రమాదేవి, జె పంగులూరు మండలం రైతులు రావూరి రమేష్ బాబులు కోరారు. న్యాయం చేయాలంటూ మంత్రి వద్ద అభ్యర్థించారు.

ఎమ్మెల్యేకు రేషన్ డీలర్ల కృతజ్ఞతలు

రావులపాలెం, మే 24 (తెలుగు ప్రభ) : బియ్యం అక్రమ రవాణాను అరికట్టే చర్యలలో భాగంగా రేషన్ వాహనాలను రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా పలువురు రేషన్ డీలర్లు వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఇంటింటికీ రేషన్ పంపిణీ అని చెప్పి రేషన్ వాహనాలు ఏర్పాటు చేసినా అవి ఏదో ఒక ఏరియాలో ఉండి మాత్రమే రేషన్ ఇచ్చేవారని లబ్ధిదారులు వాహనం వద్దకు వెళ్లి సరుకులు తీసుకోవాల్సి వచ్చేదని వారు చెప్పారు.వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక కూలి పనులు చేసుకునే వారు పని మానుకుని వేచి చూస్తూ ఉండేవారని గుర్తు చేసుకున్నారు. అదీకాక రేషన్ వాహనాల వల్ల ప్రభుత్వానికి అధిక ఖర్చు తప్ప ప్రయోజనం పెద్దగా లేదన్నారు.ఈ వాహనాలు రాక మునుపు రేషన్ డీలర్ల వద్ద ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో తెచ్చుకునే వెసులుబాటు ఉండేదన్నారు. అధిక శాతం ప్రజలు రేషన్ దుకాణాల వద్దే సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. రేషన్ డీలర్లకు పూర్వ వైభవం తెచ్చిన కూటమి ప్రభుత్వానికి పలువురు రేషన్ డీలర్లు ఎమ్మెల్యే సత్యానంద రావు ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యా కిట్లను పంపిణీ చేయాలి

డా.స్వామి నాయుడు

అనంతగిరి, మే 24 (తెలుగుప్రభ): మండలంలోని అన్ని పాఠశాలలకు ప్రణాళికబద్ధంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను పంపిణి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ స్వామి నాయుడు ఆదేశించారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలిక) సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్ల స్టాక్ పాయింట్‌ను అయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి చదువుకునే విద్యార్థుల, విద్యార్థినీ నమోదు సంఖ్య ఆధారంగా విద్యా కిట్ల ను సరఫరా చేయాలన్నారు. విద్యాబ్యాసం కోసం పాఠశాలల్లో చేరే బాల, బాలికల సంఖ్య ను పరిగణలోకి తీసుకొని ప్రధానోపాధ్యాయులుకు విద్యా కిట్లు అందజేయాలనీ మండల విద్యా శాఖధికారి కు సూచించారు. కిట్లు పంపిణిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖధికారి కె. బాలాజీ, స్కూల్స్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ గణేష్, ఆంజనేయులు, రామకృష్ణ, రవి కుమార్, సునీత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన యోగాంధ్ర శిక్షణ



గుంటూరు, మే 24 (తెలుగు ప్రభ): యోగాంధ్ర 2025 సాధనే లక్ష్యంగా ప్రభుత్వం యోగా మాసోత్సవాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 100 మంది టీఓటీల, మాస్టర్ ట్రైనీలకు యోగా శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. స్థానిక ఇండోర్ స్టేడియంలో ప్రత్యక్షంగా 30 మందికి, మిగిలిన 70 మందికి ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని డీఎం అండ్ హెచ్‌వో డా.ఎస్.జీవనరాణి, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ ఆనందరావు పర్యవేక్షించారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం నుంచి మండలాలు, మున్సిపా లిటీల్లో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందులో భాగస్వాములు కావాలని కోరారు.

ఫారం నెం. ఐఎన్‌సి-26

[కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30కు అనుగుణంగా]

ఒక రాష్ట్రం నుంచి ఇంకొక దానికి కంపెనీ యొక్క సమోదిత కార్యాలయం యొక్క మార్పు కొరకు వార్తా పత్రికలలో ప్రచురించబడనున్న వారి సమక్షంలో రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్, కేంద్ర ప్రభుత్వము వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 యొక్క ఉప రూల్ (5) యొక్క క్లాజ్ (a) విషయంలో

మరియు

కోనసీమ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN:U70109AP2014PTC095637)

తన నమోదిత కార్యాలయం: 2-129/1, అయినవిల్లి గ్రామం, అయినవిల్లి మండలం, తూర్పు గోదావరి, 533211, ఆంధ్రప్రదేశ్, ఇండియా వద్ద కలిగి ఉన్న దాని విషయంలో

..... **పిటిషనర్ కంపెనీ**

సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, విజయవాడ వారి పరిధి (క్రింద) నుండి "తెలంగాణ రాష్ట్రమునకు (రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ వారి పరిధి (క్రింద)** తన నమోదిత కార్యాలయమును మార్చుటకు కంపెనీకి వీలుగా 06 మార్చి, 2025న జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానము యొక్క షరతులు అనుసరించి కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు యొక్క నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వము వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ప్రతిపాదించుచున్నది.

కంపెనీ యొక్క నమోదిత కార్యాలయపు ప్రతిపాదిత మార్పు వలన ఏవ్యక్తి ప్రయోజనాలకైనా భంగం వాటిల్లుతుందని భావించిన యెడల ఇన్వెస్టర్ కంప్లైంట్ ఫారం భర్తీ చేయడం ద్వారా MCA-21 పోర్టల్ (www.mca.gov.in) లేదా అతని/ ఆమె అభ్యంతరాలను మద్దతుగా అఫిడవిట్ ద్వారా అతని /ఆమె ఆసక్తి యొక్క ప్రభావం తెలుపుతూ మరియు వ్యతిరేకించుటకు గల ఆధారాలతో పాటు ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల లోపల ఈ దిగువ సూచించిన చిరునామా వద్ద తన నమోదిత కార్యాలయము వద్ద దరఖాస్తు కంపెనీకి ఒక ప్రతితోపాటు **3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ** చిరునామా వద్ద **రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్** వారికి అందజేయవలెను లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపవలెను.

కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం:
2-129/1, అయినవిల్లి గ్రామం, అయినవిల్లి మండలం,
తూర్పు గోదావరి - 533211, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

కోనసీమ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మరియు కొరకు
సం/-
వెంకట సత్యనారాయణ రాజు తోటకూర
డైరెక్టర్
DIN: 02254926

తేదీ : 24-05-2025
స్థలం : అయినవిల్లి

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: ఇండియన్ రేయన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362266.

కార్పొరేట్ కార్యాలయం : 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగాం (ఈస్ట్) ముంబాయి-400063, ఎంహెచ్

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) యొక్క నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకపు కోసం ఇ-వేలం 30 రోజుల అమ్మకం ప్రకటన.

24.03.2025న జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ - అహ్మదాబాద్‌చే జారీ చేయబడిన ఉత్తర్వులో రికార్డు చేయబడిన విధంగా విలీనం పథకం తేది 11.03.2024 ప్రకారం ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్యన విలీనం ఫలితంగా తెల్పిన తనఖా ఉంచిన ఆస్తులకు సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌చే చేపట్టబడిన అన్ని SARFAESI చర్యలు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ విలీనమైన కంపెనీకి బదలాయించబడ్డాయి. తదనుగుణంగా ఈ దిగువ తెల్పిన రుణగ్రహీతలు / సహ రుణగ్రహీతల నుండి తదుపరి ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి ఈ దిగువ తెల్పిన బకాయిల కొరకు హామీ గల రుణదాత యొక్క హామీ గల బకాయిలను రాబట్టుకొనుట కొరకు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా ఈ దిగువ తెల్పిన హామీ గల ఆస్తుల యొక్క స్వాధీనతను ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ / హామీ గల రుణదాత యొక్క అధీకృత అధికారి యొక్క చేపట్టినారు. సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌నకు రావలిసిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు ఈ దిగువ తెల్పిన ఆస్తి "ఎక్కడ ఉన్నది అక్కడ", "ఏది ఉంటే అది" మరియు "ఎలా ఉంటే అలా" ప్రాతిపదికన ఇ-వేలం నిర్వహించబడుతుంది.

ఇ-వేలము తేది మరియు సమయము: 02-07-2025, ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల మధ్యన
కెవైసి మరియు బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) స్వీకరించుటకు చివరి తేది: 01.07.2025

క్ర సం	రుణగ్రహీతలు & సహ రుణగ్రహీతల పేరు	ఆస్తులు / హామీ గల ఆస్తుల యొక్క వివరం మరియు స్వాధీనత తేది	రిజర్వు ధర (రూ.లలో)	బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) (రూ.లలో) / పెంపుదల విలువ (రూ.లలో)	డిమాండ్ ప్రకటన తేది & పూర్తి మొత్తం (రూ.లలో)
1	**1. మెస్సర్స్ బికారి సాహెబ్ డైరీ ఫామ్ (తన ప్రొప్రయిటర్ శ్రీ షేక్ బికారి సాహెబ్ ద్వారా) 2. శ్రీ షేక్ బికారి సాహెబ్ (తండ్రి దరియసాహెబ్) 3. శ్రీమతి మహబ్బి షేక్ (భర్త బికారి సాహెబ్) రుణ ఖాతా నెం:** ABGUNSTS 000000603091	డాక్యుమెంట్ నెం. 2602/2017. తేది: 31.07.2017 కలిగి ఉన్న గిఫ్ట్ డీడ్ క్రిందకు వచ్చు ఆస్తి యొక్క షెడ్యూలు గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, వెనిగండ్ల గ్రామ పంచాయతీ ఏరియా, వెనిగండ్ల గ్రామం, డి.నెం. 308/ఎ3, ఎ. 21.68 సెంట్లు విస్తీర్ణం కలిగి ఉన్నది మరియు దాని నుండి ఆర్‌సిసి నివాస భవనం యొక్క 148 చ.గ.ల విస్తీర్ణం కలిగి ఉన్నది. ఇం.నెం. 3.90 సరిహద్దులు: **తూర్పు**: గల్లీ బజార్ 23.00 అ; **దక్షిణం**: కాకాని వెంకటేశ్వర్లు తండ్రి సాంబయ్యకు చెందిన ఆస్తి 69.09 అ; **పడమర**: పంచాయతీ బజార్ 15.00 అ; **ఉత్తరం**: జొన్నల సాంబిరెడ్డి మరియు కొల్లిపర భాస్కరరావుకు చెందిన సంబంధిత ఆస్తి గోడ 70.06 అ; ఈ సరిహద్దు లోపల అందులోని అన్ని ప్రస్తుతమున్న నిర్మాణములతో ఆర్‌సిసి రోడ్డు, రెసిడెన్షియల్ భవనం యొక్క 148 చ.గ.లు లేదా 123.74 చ.మీ.ల విస్తీర్ణం కలిగి ఉన్నది. **షెడ్యూలు - బి** డాక్యుమెంట్ నెం. 3207/ 2017 తేది: 16.09.2017 కలిగి ఉన్న సేల్ డీడ్ క్రిందకు వచ్చు ఆస్తి యొక్క షెడ్యూలు. గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, వెనిగండ్ల గ్రామ పంచాయతీ ఏరియా, వెనిగండ్ల గ్రామం, డి.నెం. 308/ఎ3, 178.5 చ.గ.ల విస్తీర్ణం కలిగి ఉండి దాని నుండి ఆర్‌సిసి నివాస భవనం యొక్క 28 చ.గ.ల విస్తీర్ణం సరిహద్దులు: **తూర్పు**: గల్లీ బజార్ కొంతమేర మరియు ఈవ్స్ స్పేస్ నుండి ఉప్పల సాంబయ్య వరకు, అనగా 7.00 అ; **దక్షిణం**: అమ్మకందారుకు చెందిన సైట్ 29.6 అ; **పడమర**: జొన్నల లక్ష్మికాంతమ్మకు చెందిన ఈవ్స్ స్పేస్ సైట్ 10.00 అ; **ఉత్తరం**: అమ్మకందారులకు చెందిన మిగిలిన ఆస్తి 29.06 అ. ఈ సరిహద్దు లోపల అందులోని అన్ని ప్రస్తుతమున్న నిర్మాణములతో ఆర్‌సిసి పైకప్పు, రెసిడెన్షియల్ భవనం యొక్క 28 చ.గ.లు లేదా 23.41 చ.మీ.ల విస్తీర్ణం కలిగి ఉన్నది. ఆవిధంగా పై రెండు షెడ్యూళ్లు ఆర్‌సిసి పైకప్పు రెసిడెన్షియల్ భవనం యొక్క 148 చ.గ.లు లేదా 123.74 చ.మీ.లు + 28.00 చ.గ.లు లేదా 23.41 చ.మీ.లు= మొత్తం 176 చ.మీ.ల విస్తీర్ణం కలిగి ఉన్నది.	**రూ. 22,34,000/- (ఇరవై రెండు లక్షల ముప్పై నాలుగు వేల రూపాయలు మాత్రమే)**	**రూ. 2,23,400/- (రెండు లక్షల ఇరవై మూడు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)** **రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**	**17.09.2024 & 17.09.2024 నాటికి రూ. 20,18,406/- (ఇరవై లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల ఆరు రూపాయలు మాత్రమే)**

అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ / హామీ గల రుణదాత యొక్క వెబ్‌సైట్ అనగా https://abfl.adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx **లేదా** https://BidDeal.in **లో ఇవ్వబడిన లింక్‌ను దయచేసి చూడగలరు.**

సంప్రదించవలసిన నెంబర్లు: ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్, అధీకృత అధికారి - 1) శ్రీ అపూర్వ థామస్ దంతి - apoorva.danthi@adityabirlacapital.com **మొబైల్ నెం. 9930909725 మీరు సమీపంలో శాఖా కార్యాలయాన్ని దర్శించవచ్చును లేదా ఆదిత్య బిర్ల ఫైనాన్స్ లిమిటెడ్‌ను సంప్రదించవచ్చును. 2) శ్రీ జాహిరూల్ లస్కర్:** (Jahirul.Laskar@adityabirlacapital.com **మొబైల్ నెం. +91 97060 03075, 3) పర్నీత్ సింగ్** (parneet.singh@adityabirlacapital.com) **మొబైల్ నెం.+91 97200 29337, 4) శ్రీ రాజేష్ విర్క్ మొబైల్ నెం.73979 30202. 5) శ్రీ శ్రీకాంత్:** srikanth.s@adityabirlacapital.com - **మొబైల్ నెం. 98840 02027.**

ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్
తేది: 25-05-2025

సం/- అధీకృత అధికారి,
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

HINDUJA HOUSING FINANCE LIMITED

నమోదిత కార్యాలయం: 27-ఎ, డెవలప్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు, ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com

APPENDIX- IV-A [See proviso to rule 8 (6)]

వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV ఎ) (రూల్ 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట"చట్టం") క్రింద **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్)** దాని **కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునాయక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008** వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏటి") బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏమ్మందో అది"** ప్రాతిపదిక మీద దానిని విక్రయించే హక్కుతో దిగువ రుణ ఖాతాలు/ప్రాపర్టీస్ నంబర్లలో చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసుకు అనుగుణంగా దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను స్వాధీనము చేసుకున్నారు. అమ్మకం వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా అధీకృత అధికారిచే అమ్మకం జరుపబడుతుంది.

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/గ్యారంటార్(లు)	23.05.2025 నాటికి మొత్తం బకాయి రూ.	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
AP/VKP/VSKP/A000000403. 1. శ్రీ గణగళ్ల సోమేశ్వరి ... రుణగ్రహీత 2. శ్రీమతి గణగళ్ల మరిసమ్మ... 1వ సహ రుణగ్రహీత 3. శ్రీ గణగళ్ల సోమేష్ ... 2వ సహ రుణగ్రహీత నివాసం: డోర్ నెం. 5-66, కొండపాలెం, పుడిమడక, విశాఖపట్నం-531011	5,72,150/-	రూ. 16,88,712/-	20-జూన్-2025 11:00 గం॥లు-14:00 గం॥లు
	స్వాధీనత తేది 21.02.2025	బయానా సొమ్ము డిపాజిట్ (ఇఎండి) రూ. 1,68,871/-	బిడ్